Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము
# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY
## PUBLISHED BY AUTHORITY

No. 24] AMARAVATI, TUESDAY, 20th SEPTEMBER, 2022.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 20th September, 2022.

## L. A. Bill No. 24 of 2022

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH SHOPS AND ESTABLISHMENTS ACT, 1988.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy Third Year of the Republic of India as follows:-

1. (1) This Act may be called the Andhra Pradesh Shops and Establishments (Amendment) Act, 2022. Short title and commencement.

(2) It shall deemed to have come into force on and form the 9th day of September, 2022.

2. In the Andhra Pradesh Shops and Establishments Act, 1988 (hereinafter referred to as the Principal Act) sub-section (5) of section 48 shall be omitted. Oomission of sub-section (5) of section 48.

3. In the principal Act, for section 61, the following shall be substituted, namely,-

"**61. Penalties - (1)** - Any employer who makes any false or incorrect statement under Section 3 shall be imposed with fine which may extend to *Rs. 10,000/-*.



J-23-41.

(2) Any employer who contravenes any of the provisions of the Sections 3, 4, 5, 7, 9 to 12, 13, 15 to 32, 34 to 47, 49, 68 and 69 shall be imposed for a first contravention with fine which may extend to Rs. 10,000/-, for a second contravention with fine which shall not be less than Rs. 10,000/- but which may extend to Rs.20,000/- and for the third or subsequent contravention with a fine which shall not be less than Rs.20,000/- but which may extend to Rs.50,000/-.

Provided that where any employer fails to possess a valid certificate of Registrations in contravention of the provisions of Sections 3, 4 and 5, he shall, in the case of a continuing contravention, be imposed with a further fine which may extend to Rs.500/- for each day during which the offence continues.

(3) whoever contravenes the provisions of Section 8 shall be imposed for a first contravention with fine which may extend to Rs. 10,000/-, and for a second or subsequent contravention with fine which may extend to Rs. 15,000/-.

(4) whoever contravenes the provisions of sub-section 2 of Section 48 shall be imposed with fine which may extend to Rs.250/- for each day during which the contravention continues.

(5) whoever contravenes the provisions of sub-section (3) of Section 48, shall be imposed with fine which may extend to Rs.250/- for each day during which the contravention continues.

(6) No order under sub-sections (1) to (5) shall be passed by the authority prescribed except after issuance of notice followed by an opportunity of hearing to the person / employer as prescribed under the Rules.

Provided that any person / employer aggrieved by any order passed by the authority prescribed, shall have a right to file an appeal within 30 days of the receipt of the order, to the appellate authority as prescribed under the Rules.

(7) In case the fine so imposed is not paid within 15 days of passing of the order by the authority concerned, whether in appeal or otherwise, the said fine shall be recovered from such person, without prejudice to any other mode of recovery, as an arrear of land revenue.

4. In the principal Act, Section 62 shall be omitted. Omission of section 62

5. In the principal Act, for section 63, the following shall be substituted, namely,- Substjitution of section 63.

"63 **Penalty for obstructing Inspector, etc.,** - (1) Any person who willfully obstructs an Inspector in the exercise of any power conferred on him by or under this Act or any person lawfully assisting such Inspector in the exercise of such power, or who fails to comply with any lawful direction made by such Inspector, shall be imposed fine upto Rs.50,000/-.

(2) The Inspector shall forward the inspection report to the authority, as prescribed, within 3 days of inspection. The authority, shall cause a notice to be issued to the establishment concerned and after giving reasonable opportunity of hearing, shall impose the fine as deemed fit.

Provided that any person aggrieved by any order passed under sub section (2) by the authority prescribed, shall have a right to file an appeal within 30 days of the receipt of the order, to the appellate authority as prescribed under the Rules.

(3) In case the fine so imposed, whether in appeal or otherwise, is not paid within 15 days of passing of the order by the authority concerned, the said fine shall be recovered, without prejudice to any other mode of recovery, as arrear of land revenue.

6. In the principal Act, sections 64 and 67 shall be omitted. Omission of sections 64 and 67.

7. (1) The Andhra Pradesh Shops and Establishments (Amendment) Ordinance, 2022 is hereby repealed. Repeal of Ordinanace No. 10 of 2022 and saving.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Government of India has undertaken several initiatives aimed at enhancing Ease of Doing Business and Ease of living for citizens and businesses. It has now been decided to focus on decriminalization of provisions of imprisonment for minor violations. These are primarily spread across laws pertaining to Labour, Industry, Finance and Taxation, Environment, Health, Safety etc. There is a need to eliminate the risk of imprisonment for citizens and businesses for minor violations. Many such provisions have outlived their utility. A comprehensive exercise in this regard has been initiated by the Government.

The Ministry of Labour and Employment codified Twenty Nine Labour laws into Four codes. While formulating the codes, reforms have been undertaken to decriminalize the provisions therein. With regard to decriminalization, a number of provisions have been either decriminalized completely or have been converted into civil penalties. To reduce the burden on police and criminal courts, the option for compounding has been included in many provisions.

In view of the decriminalization, the amendments are proposed for imposing fines for violations instead of imprisonment and for also consequential deletion of provisions relating to prosecution.

The proposed measures are in pursuance of the policy to decriminalize provisions relating to the establishment and running of shops and establishments; and such measures are required to be introduced emergently in public interest for improving the standards of Ease of Doing Business in Andhra Pradesh and India and also to be compliant with the objectives of the Four Central Labour Codes that shall come into effect shortly, and therefore, the same requires urgent legislative intervention.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Shops and Establishments (Amendment) Ordinance, 2022 (A.P Ordinance No. 10 of 2022) was promulgated by the Governor on the 9th September, 2022.

The Bill seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**GUMMANUR JAYARAM,**
LABOUR FACTORIES BOILERS AND INSURANCE
MEDICAL SERVICES.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 3 and 5 of the Andhra Pradesh Shops and Establishments (Amendment) Bill, 2022 authorizes the Government to issue notification to carry out the purposes of the Act.

All such rules so made, which are intended to cover matters mostly of procedural in nature are to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provision of the Bill regarding Delegated Legislation is thus of a normal type and mainly intended to cover matters of procedure.

**GUMMANUR JAYARAM,**
LABOUR FACTORIES BOILERS AND INSURANCE
MEDICAL SERVICES.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Andhra Pradesh Shops and Establishments (Amendment) Bill, 2022, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**GUMMANUR JAYARAM,**
LABOUR FACTORIES BOILERS AND INSURANCE MEDICAL SERVICES.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Lagislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు
# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో
## 2022, సెప్టెంబర్ నెల, 20వ తేదీన ప్రవేశపెట్టబడినది.
## 2022లోని 24వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ దుకాణములు మరియు సంస్థల చట్టము, 1988ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై మూడవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ దుకాణములు మరియు సంస్థల (సవరణ) చట్టము, 2022 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది 9 సెప్టెంబరు, 2022వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ దుకాణములు మరియు సంస్థల చట్టము, 1988 (ఇందు ఇకమీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు) యొక్క 48వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (5)ను వదిలి వేయవలెను. 48వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (5)ను వదిలివేయుట. 1988లోని 20వ చట్టము.

3. ప్రధాన చట్టపు 61వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,- 61వ పరిచ్ఛేదమును ఉంచుట.

"**61.** పెనాల్టీలు - (1) 3వ పరిచ్ఛేదము క్రింద ఏదేని బూటకపు లేక తప్పుడు వివరణ చేసిన ఎవరేని యజమానికి రూ.10,000/-ల వరకు విస్తరించదగు జరిమానాను విధించవలెను.

(2) 3, 4, 5, 7, 9 నుండి 12, 13, 15 నుండి 32, 34 నుండి 47, 49, 68 మరియు 69 పరిచ్ఛేదములలోని నిబంధనలలో దేనినైనా ఉల్లంఘించిన ఎవరేని యజమానికి, అట్టి మొదటి ఉల్లంఘనకు రూ.10,000/-ల వరకు విస్తరించదగు జరిమానాను, రెండవ ఉల్లంఘనకు రూ.10,000/-లకు తక్కువ కాకుండా రూ.20,000/-ల వరకు విస్తరించదగు జరిమానాను మరియు మూడవ లేక తదుపరి ఉల్లంఘనకు రూ.20,000/-లకు తక్కువ కాకుండా రూ.50,000/-ల వరకు విస్తరించదగు జరిమానాను విధించవలెను.

అయితే, ఎవరేని యజమాని, ఉల్లంఘన కొనసాగిన సందర్భములో 3, 4 మరియు 5 పరిచ్ఛేదములలోని నిబంధనలకు విరుద్ధముగా రిజిస్ట్రేషన్ యొక్క చెల్లదగిన ధ్రువపత్రమును కలిగియుండుటలో విఫలమైనపుడు, అతడు అట్టి అపరాధము కొనసాగిన సమయములో ఒక్కొక్క రోజుకు, రూ.500/-ల వరకు విస్తరించదగు తదుపరి జరిమానాను అతనికి విధించవలెను.

(3) 8వ పరిచ్ఛేదములోని నిబంధనలను ఉల్లంఘించిన వారెవరైనా, మొదటి ఉల్లంఘనకు రూ.10,000/-ల వరకు విస్తరించదగు జరిమానాతో మరియు రెండవ లేక తదుపరి ఉల్లంఘనకు రూ.15,000/-ల వరకు విస్తరించదగు జరిమానాను విధించవలెను.

(4) 48వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)లోని నిబంధనలను ఉల్లంఘించిన వారెవరైనా అట్టి ఉల్లంఘన కొనసాగిన సమయములో ఒక్కొక్క దినమునకు రూ.250/-ల వరకు విస్తరించదగు జరిమానాను విధించవలెను.

(5) 48వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3)లోని నిబంధనలను ఉల్లంఘించిన వారెవరైనా అట్టి ఉల్లంఘన కొనసాగిన సమయములో ఒక్కొక్క దినమునకు రూ.250/-ల వరకు విస్తరించదగు జరిమానాను విధించవలెను.

(6) నియమముల క్రింద విహితపరచబడినట్లుగా వ్యక్తి/యజమాని ఆకర్ణింపబడుటకు అతనికి ఒక అవకాశము ఇచ్చి నోటీసును జారీచేసిన తరువాతనే తప్ప విహితపరచిన ప్రాధికారిచే ఉప-పరిచ్ఛేదములు (1) నుండి (5) క్రింద ఎట్టి ఉత్తరువును చేయరాదు.

అంతేకాకుండా, విహితపరచిన ప్రాధికారిచే జారీచేయబడిన ఏదేని ఉత్తరువు ద్వారా వ్యధితుడైన ఎవరేని వ్యక్తి/యజమాని అట్టి ఉత్తరువు అందిన 30 దినములలోగా, నియమముల క్రింద విహితపరచినట్లు అపిలేటు ప్రాధికారికి ఒక అపీలును దాఖలు చేసుకొను హక్కును కలిగియుండవలెను.

(7) సంబంధిత ప్రాధికారిచే ఉత్తరువు అది అపీలు లేదా ఇతరత్రా ఏదైనప్పటికీ జారీచేయబడిన 15 దినములలోగా అట్లు విధించిన జరిమానా చెల్లించని సందర్భములో ఏదేని నష్టము కలిగించని ఇతర వసూలు పద్ధతిలో సదరు జరిమానాను భూమిశిస్తు బకాయిగా అట్టి వ్యక్తి నుండి వసూలు చేయవలెను.".

62వ పరిచ్ఛేదమును వదిలివేయుట.

4. ప్రధాన చట్టపు 62వ పరిచ్ఛేదమును వదిలివేయవలెను.

63వ పరిచ్ఛేదమును ఉంచుట.

5. ప్రధాన చట్టములోని 63వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

**"63. ఇన్‌స్పెక్టర్‌ను ఆటంకపరచుట మొదలగు వాటికి పెనాల్టీ** :- (1) ఈ చట్టము ద్వారా లేదా దాని క్రింద ఒక ఇన్‌స్పెక్టరుకు ఒసగబడిన ఏదేని అధికారమును వినియోగించుటలో అతనికి లేదా అట్టి అధికారమును వినియోగించుటలో అట్టి ఇన్‌స్పెక్టరుకు చట్టబద్ధముగా సహాయపడునట్టి ఎవరేని వ్యక్తికి ఉద్దేశ్యపూర్వకముగా ఆటంకము కలిగించిన ఎవరేని వ్యక్తి లేదా అట్టి ఇన్‌స్పెక్టర్ చేసిన ఏదేని చట్టబద్ధమయిన ఆదేశాన్ని పాటించుటకు విఫలమైన వ్యక్తికి రూ.50,000/-ల వరకు జరిమానాను విధించవలెను.

(2) ఇన్‌స్పెక్టర్, తనిఖీ జరిగిన మూడు దినములలో విహితపరచిన విధముగా తనిఖీ నివేదికను ప్రాధికారికి పంపించవలెను. ప్రాధికారి, సంబంధిత సంస్థకు నోటీసు జారీ అయినట్లు చేయవలెను మరియు ఆకర్ణింపబడుటకు తగిన అవకాశమును ఇచ్చిన తరువాత ఉచితమని భావించినట్టి జరిమానాను విధించవలెను.

అయితే, విహితపరచిన ప్రాధికారిచే ఉప-పరిచ్ఛేదము (2) క్రింద జారీచేసిన ఏదేని ఉత్తరువు ద్వారా వ్యధితుడైన ఎవరేని వ్యక్తి అట్టి ఉత్తరువు అందిన 30 దినములలోగా నియమముల క్రింద విహితపరచబడినట్లుగా అపిలేటు ప్రాధికారికి అపీలును దాఖలు చేసుకొనుటకు హక్కును కలిగివుండవలెను.

(3) సంబంధిత ప్రాధికారి, ఉత్తరువు, జారీచేసిన అపీలు అయిన లేదా ఇతరత్రా అయిన, 15 దినములలోగా అట్లు విధించిన జరిమానాను చెల్లించనిచో ఏదేని నష్టము కలిగించని ఇతర వసూలు పద్ధతిలో సదరు జరిమానాను భూమి శిస్తు బకాయిగా వసూలు చేయవలెను.".

6. ప్రధాన చట్టములోని 64 మరియు 67 పరిచ్ఛేదములను వదిలివేయవలెను. 64 మరియు 67 పరిచ్ఛేదములను వదిలివేయుట.

7. (1) ఆంధ్రప్రదేశ్ దుకాణములు మరియు సంస్థల (సవరణ) అధ్యాదేశము, 2022 ఇందుమూలముగా రద్దు చేయబడినది. 2022లోని 10వ అధ్యాదేశము రద్దు మరియు మినహాయింపు.

(2) అట్టి రద్దుతో సంబంధం లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద చేసిన ఏదేని లేదా తీసుకున్న ఏదేని చర్య ఈ చట్టం క్రింద చేసిన లేదా తీసుకున్నదిగా భావించబడవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

భారత ప్రభుత్వము పౌరుల మరియు వర్తకుల నిమిత్తం సులభతర వాణిజ్యం మరియు నివాసయోగ్యతను వృద్ధి చేయుటకై అనేక చర్యలను చేపట్టింది. చిన్నపాటి అతిక్రమణలకు కారావాస నిబంధనలను నేరరహితం చేయుటపై దృష్టిపెట్టాలని ఇప్పుడు నిర్ణయించడం జరిగినది. ఇవి ప్రధానంగా కార్మిక, పారిశ్రామిక, ఆర్థిక మరియు పన్ను విధించుట, పర్యావరణము, ఆరోగ్యము, రక్షణ మొదలగు వాటికి సంబంధించిన శాసనములలో వ్యాపించి ఉన్నాయి. చిన్నపాటి అతిక్రమణలకు పౌరులు మరియు వర్తకులకు కారావాసమును విధించే ప్రమాదమును తొలగించవలసిన అవసరమున్నది. వాటి ప్రయోజకతకై అనేక అట్టి నిబంధనలకు కాలం చెల్లినది. ఈ విషయములో ప్రభుత్వము ఒక విస్తృతమైన ప్రక్రియను ప్రారంభించినది.

కార్మిక మరియు ఉపాధికల్పన మంత్రిత్వ శాఖ, ఇరవై తొమ్మిది కార్మిక శాసనములను నాలుగు స్మృతులలోనికి క్రోడీకరించినది. అట్టి స్మృతులను రూపొందించు సమయములో అందులోని నిబంధనలను నేరరహితముగా చేయుటకు సంస్కరణలను చేపట్టుట జరిగినది. నేరరహితం చేయుటకు సంబంధించి అనేక నిబంధనలను పూర్తిగా నేరరహితం చేయుటగాని లేదా సివిల్ పెనాల్టీలుగా మార్పిడి చేయుటగాని జరిగినది. పోలీసు మరియు క్రిమినల్ న్యాయస్థానములపై భారమును తగ్గించుటకుగాను చాలా నిబంధనలలో రాజీ పరిష్కార ఐచ్ఛికాన్ని చేర్చడం జరిగినది.

నేరరహితం దృష్ట్యా, కారావాసము మరియు ప్రాసిక్యూషనుకు, సంబంధించిన నిబంధనలను కూడా పర్యవసానంగా తొలగించుటకు బదులుగా అట్టి అతిక్రమణలకు జరిమానాలను విధించుట కొరకు సవరణలను ప్రతిపాదించడమైనది.

దుకాణములు మరియు సంస్థల స్థాపన మరియు నిర్వహణకు సంబంధించిన నిబంధనలను నేరరహితం చేయుటకైన విధానమును పురస్కరించుకొని ప్రతిపాదిత చర్యలను ఉద్దేశించడమైనది మరియు ఆంధ్రప్రదేశ్ మరియు భారతదేశములో సులభతర వాణిజ్య ప్రమాణములను మెరుగుపరచుటకు మరియు త్వరలో అమలులోనికి వచ్చునట్టి నాలుగు కేంద్ర ప్రభుత్వ కార్మిక స్మృతులలోని ఉద్దేశాలను నెరవేర్చుటకు, ప్రజాహితము దృష్ట్యా, తక్షణమే అట్టి చర్యలను ప్రవేశపెట్టవలసిన అవసరమున్నది. అందుచేత సత్వరమే శాసనపరముగా జోక్యం చేసుకొనవలసిన ఆవశ్యకత ఏర్పడినది.

రాష్ట్ర శాసనమండలి ప్రోరోగ్ చేయబడి సమావేశములో లేనందున మరియు పై నిర్ణయాన్ని వెంటనే అమలు చేయవలెనని నిర్ణయించినందున గవర్నరు ఆంధ్రప్రదేశ్ దుకాణములు మరియు సంస్థల (సవరణ) అధ్యాదేశము, 2022 (2022లోని 10వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను 9, సెప్టెంబరు 2022వ తేదీన జారీచేయడమైనది.

పై నిర్ణయమును అమలుపరచుటకు సదరు అధ్యాదేశము స్థానే ఈ బిల్లు ప్రవేశపెట్టుటకు ఉద్దేశించినది.

గుమ్మనూరు జయరాం
కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్లు మరియు
కార్మిక బీమా వైద్య సేవల శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

ఆంధ్రప్రదేశ్ దుకాణములు మరియు సంస్థల (సవరణ) బిల్లు, 2022లోని ఖండములు 3 మరియు 5లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి నియమములు చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినది.

గుమ్మనూరు జయరాం

కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్లు మరియు

కార్మిక బీమా వైద్య సేవల శాఖ మంత్రి.

**<u>ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.</u>**

ఆంధ్రప్రదేశ్ దుకాణములు మరియు సంస్థల (సవరణ) బిల్లు, 2022ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

గుమ్మనూరు జయరాం
కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్లు మరియు
కార్మిక బీమా వైద్య సేవల శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.